ఖనిలో బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

గోదావరిఖనిలో బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గోదావరిఖని, మే 16: బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం గోదావరిఖని ప్రధాన రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బైఠాయించారు. కాంగ్రెస్ మోసపూరిత విధానాలను నిరసన తెలిపారు. ఎన్నికల ముందు వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఎన్నికలు అయిపోయాక సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రైతులను మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో 90 శాతం దొడ్డు రకం వడ్లు సాగుచేస్తారని, దీంతో రైతులను మోసం చేసేందుకే సీఎం సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పారన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అవలంబిస్తున్న వైఖరిని బీఆర్ఎస్ ఎండగడుతున్నామని చెప్పారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు

అబద్ధపు హామీలకు కేరాఫ్ కాంగ్రెస్

పెద్దపల్లి, మే16: అబద్ధపు హామీలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి విమర్శించారు. అధికారం కోసం ఆచరణ సాధ్యం కానీ హామీలిచ్చి కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. సన్న, దొడ్డు వడ్లకు క్వింటాలుకు రూ. 500 చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ తొలిముఖ్య మంత్రి కేసీఆర్ పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికలు అయిపోయినా బోనస్ ప్రకటించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికలు అయిపోయాక ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రైతాంగాన్ని మరోసారి వంచించి మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఒక మాట... ఎన్నికల తరువాత మరోమాట మాట్లాడడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుబాటు అవుతుందని దుయ్యబట్టారు.హామీలు అమలు చేసే దాకా బీఆర్ఎస్ ప్రజలు, రైతుల పక్షాన నిలిచి పోరాటాలు చేస్తుందని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఎంపీపీలు పోన్నమనేని బాలాజీ రావు, నూనెటి సంపత్, తానిపర్తి స్రవంతి –మోహన్ రావు, పెద్దపల్లి వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, నాయకులు దాసరి ఉష, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, బైరెడ్డి రాంరెడ్డి, మార్కు లక్ష్మణ్, కొయ్యడ సతీష్, ఉప్పురాజ్ కుమార్, పూదరి చంద్రశేఖర్, పెంచా ల శ్రీధర్, పెద్ది వెంకటేశ్, వైద శ్రీనివాస్, పీ లక్ష్మణ్, కాసిపాక వాసు, నియోజక వర్గం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు.

దొడ్డు వడ్లకూ బోనస్ ఇవ్వాలి

మంథనిలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

మంథని, మే 16: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వడ్లకు రూ. 500బోనస్ ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ మండలాధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మంథనిలో గురువారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ తీశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ మాట్లాడారు. రైతులకు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500ల బోనస్ ప్రకటించాలని, లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బత్తుల సత్యనారాయణ, కాయితి సమ్మయ్య, పెగడ శ్రీనివాస్, ఎరుకల రవి, ఆడిచర్ల సమ్మయ్య, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- అంతర్జాతీయ స్థాయిలో కీర్తి సాధించాలి
- ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీఎం సూర్యనారాయణ

యైటింక్లయిన్‌కాలనీ, మే 16 : యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఆర్జీ–2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సూచించారు. యైటింక్లయిన్ కాలనీలోని అబ్దుల్ కలాం క్రీడా మైదానంలో జాతీయ స్థాయి డార్జ్‌బాల్ క్రీడా పోటీలను గురువారం ప్రారంభించారు. ముందుగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని గౌరవ వందన స్వీకరించి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. 2005 లో పురుడు పోసుకున్న డార్జ్ బాల్ అనతి కాలంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడలో నైపుణ్యాన్ని పెంపొందించుకునేలా కఠోర సాధన చేయాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రెండు రోజులపాటు జరుగుతున్న ఈ పోటీలు ప్రధానంగా పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రాంతాల యువతీ, యువకులను ప్రోత్సహించినవారవుతారని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న రాష్ట్రాల జట్టు వివరాలుః తెలంగాణ, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, కర్నాటక, హర్యానా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రా, గుజరాత్, కేరళ. కార్యక్రమంలో డీజీఎం(ప) జీ రాజేంద్రప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, డార్జ్‌బాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్, డార్జ్ బాల్ అధ్యక్షుడు కే. నర్సింహారెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ పాశం శ్రీనుయాదవ్, టంగుటూరి రాజయ్య, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, పీఈటీలు కే. సత్యనారాయణ, పాశం ఓదెలు యాదవ్, రవీందర్‌రావు, సతీశ్, శ్రీరాములు, రిఫరీలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం, మే 16: మండలంలోని దర్యాపూర్ మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిసున్నామని ప్రిన్సిపాల్ వీఎస్వీ రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 31వ వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూప్‌లలో 40 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. అన్ని గ్రూపులకు కలిపి 160 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పదో తరగతిలో పొందిన జీపీఏ మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవిద్యార్థులు పదో తరగతి పాస్ ఆన్‌లైన్ మెమో, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్టు ఫొటోలతో కాలేజీలో ఆన్‌లైన్ అప్లికేషన్ ఫారం సమర్పించాలని సూచించా రు. మెరిట్ ప్రతిపాదికన అడ్మిషన్ కల్పిస్తామని వివరించారు.

అవగాహన

ఓదెల, మే 16: వడదెబ్బ, పరిసరాల పరిశుభ్రతపై చిన్నకొమిరెలో ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం గురువారం ఆటపాటలతో అవగాహన కల్పించింది. వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండడానికి పరిసరాల శుభ్రతగా ఉంచుకోవాలని సూచించారు. కళాకారులు జనగామ రాజనర్సు, బుర్ర శంకర్‌గౌడ్, కొండ్ర వెంకన్న, ఇల్లందుల మల్లేశం, సలేంద్ర రాజన్న, జిన్నా రమ, దీకొండ శ్రావణ్, కన్నూరు రేణుక పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములను నిరంతరం పర్యవేక్షించాలి

- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్

జేఎన్టీయూలో స్ట్రాంగ్ రూములను పరిశీలిస్తున్న పార్లమెంట్ ఆర్వో ముజామ్మిల్ ఖాన్

రామగిరి, మే 16: ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూములను నిరంతరం పర్యవేక్షించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. సెంటినరీకాలనీలోని జేఎన్‌టీయూ కళాశాలను గురువారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ పరర్యవేక్షణపై అధికారులకు పలు సలహాలు చేశారు.నియోజకవర్గం పరిధిలోని ధర్మపురం, పెద్దపల్లి, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గాల కౌంటింగ్ రామగిరి కళాశాలలో ఉంటుందన్నారు. ఈ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పోలైన ఈవీఎంలను స్ట్రాంగ్ రూము లో భద్రపర్చామని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచల పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పా టు చేశామని అనుమతి లేకుండా ఎవరు లోపలికి వచ్చే వీలు లేదన్నారు. పూర్తిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. స్ట్రాంగ్ రూములకు వేసిన సీజ్‌లను పరిశీలించి రిజిస్టర్‌లో సంతకం చేశారు. జూన్ 4న కౌంటింగ్‌కు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, కెమెరా మానిటరింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.సహాయ రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్,గంగయ్య,తహసీల్దార్లు ఉన్నారు.

డెంగీపై అవగాహన

ర్యాలీ తీస్తున్న వైద్యులు, సిబ్బంది

ఎలిగేడు, మే 16: జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నిస్సీ క్రిస్టినా ఆధ్వర్యంలో వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ముందుగా ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రిస్టినా మాట్లాడారు. డెంగీ లక్షణాలుంటే అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడం, తలనొప్పి, కండరాలు, కీళ్లనొప్పులు, ఆకలి మందగించడం, శరీరంమీద దద్దుర్లు రావడం, వాంతులు, వికారం, రక్తపోటు పడిపోవడం, తీవ్ర రక్తస్రావం వంటివి సంభవిస్తాయని వివరించారు. ఈ లక్షణాలు ఉన్నవారిని తక్షణం ఎలీసా అనే రక్త పరీక్షలు చేయించాలని చెప్పారు. దోమలు పరిసర ప్రాంతాలో వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలువలేకుండా చూసుకోవాలని ఆ దోమలు నీటిద్వారానే వృద్ధి చెందుతాయని తెలిపారు. పగటి పూట మాత్రమే కుట్టే ఈ దోమలను ప్రతి మంగళవారం, డ్రైడే శుక్రవారం రోజుల్లో లార్వా దశలోనే నిర్మూలిద్దామని డాక్టర్ క్రిస్టినా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కేశవ రెడ్డి, సూపర్‌వైజర్స్ నాగమణి, లక్ష్మన్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరీదేవితో పాటుగా గ్రామస్థులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేత

ఓదెల, మే 16: కొలనూర్ గ్రామానికి చెందిన పొడిశెట్టి రాజేశ్వరి శారీరక వైకల్యంతో బాధపడుతున్నది. సుల్తానాబాద్‌లోని శివాలయం చైర్మన్ అల్లెంకి సత్యనారాయణ దంపతులు వీల్‌చైర్‌ను గురువారం అందజేశారు. సత్యనారాయణ–భాగ్యలక్ష్మి పెండ్లి రోజు కావడంతో వారు పేదలకు సాయం చేయాలనే ఆలోచనతో కొలనూర్‌లోని దివ్యాంగురాలు రాజేశ్వరి గురించి తెలుసుకొని సాయం అందించారని ఏగోలపు జ్యోషిక, కౌశిక్ తెలిపారు. పేదలకు కు సహాయం అందించిన దాతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బొడ్ల శ్రీనివాస్, అల్లెంకి అరుణ్, బైరి రవిగౌడ్, అమీన్‌బేగ్, బండారి ఐలయ్య, ముంజాల బాబు, సాత్తూరి రవి, మార్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పై శ్రద్ధ పెట్టాలి

పెద్దపల్లిరూరల్, మే 16: పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. మండలంలోని చీకురాయిలో గురువారం డీపీవో పర్యటించారు. పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్డు, శ్మశాన వాటిక, నర్సరీలను పరిశీలించారు. ఆమె వెంట మండల పంచాయతీ అధికారి సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి రాధ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Peddolla Raju, S/o. Rajaiah, H.No. 7-20/1, Nizamabad V/o Konaraopet Mandal, Rajanna Sircilla Dist. my surname was changed as Thallapally Raju S/o Rajaiah.
NTK-311464

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నేడు విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన

పెద్దపల్లి, మే16: విత్తనాలు ఎరువుల నియంత్రణ చట్టంపై నేడు (మే 17న) అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వ్యవసాయ, పోలీస్ శాఖ సంయుక్తంగా విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే వాన కాలంలో వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలు విత్తన ఎరువుల నిల్వలో గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ శాఖ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఆధీకృత పురుగు మందులు, ఎరువులు విత్తన డీలర్లు పాల్గొనాలని సూచించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఓదెల, మే 16: జీలకుంటలో ఈత నేర్చుకోవడానికి వెళ్లి మృత్యువాత పడిన ఇంటర్ విద్యార్థి దొడ్డిపెల్లి అరవింద్ కుటుంబాన్ని ఎమ్మెల్యే విజయ రమణారావు గురువారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మడకలో ఎంపీటీసీ మామ గోపాల్‌రెడ్డి మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు బ్రహ్మచారి, రజనీకాంత్‌గౌడ్, సమ్మిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, సాగర్, హన్మంతరెడ్డి ఉన్నారు.

దాసరి పరామర్శ

మడక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నోముల ఇంద్రారెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి గురువారం మృతి చెందగా, ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, గొర్ల కుమార్, క్రాంతి, శివ, ఐలయ్య తదితరులు ఉన్నారు.

పిడుగు పాటుతో బర్రె మృతి

సుల్తానాబాద్ రూరల్, మే16: మండలంలోని కాట్నపల్లిలో పిడుగు పాటుతో బర్రె మృతి చెందింది. కాట్నపల్లిలోని గ్రామంలోని శ్రీనివాస్‌కు చెందిన బర్రె గ్రామ శివారులో మేతకు వెళ్లింది. గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో పిడుగు పడి బర్రె మృతి చెందింది. బర్రె విలువ దాదాపు రూ. లక్ష ఉంటుందని బాధితుడు తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరాడు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం..

ఆందోళనలో రైతులు

జూలపల్లిలోని కొనుగోలు కేంద్రంలో వడ్ల కుప్పలు

జూలపల్లి, మే 16 : జూలపల్లిలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వారం నుంచి ధాన్యం తూకం వేయడం లేదనీ, ప్రజాప్రతినిధులు, అధికారులు తమను పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. జూలపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో దాదాపు నెలన్నర రోజుల క్రితం ఏఎంసీ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఇప్పటి దాకా 6 వేల క్వింటాళ్ల వడ్లు సేకరించి మిల్లులకు తరలించారు. 2 వేల క్వింటాళ్లు తూకం వేయగా, దాదాపు మరో 15 వేల క్వింటాళ్ల ధాన్యం తూకం వేయాల్సి ఉంది. తరచూ ఉరుములు, మెరుపులు, గాలి వానలకు రైతులు గుబులు పడుతున్నారు. అకాల వర్షాలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రోజుల తరబడి వడ్ల కుప్పల వద్ద కాలం గడపాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోళ్లలో జాప్యం రైతులను మరింత కృంగదీస్తున్నాయి. అమ్మకానికి నిల్వ చేసిన ధాన్యం వర్షాలకు తడవకుండా పరదాలు కిరాయి తెచ్చుకుని కుప్పలపై కప్పుకుంటూ నానాతంటాలు పడుతున్నారు. లారీల కొరతకు తోడు ప్రైవేట్ వ్యాపారులు హమాలీలను మక్కలు తరలించుకోడానికి వినియోగించుకుంటున్నట్లు నిర్వాహకులు పేర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ట్రాన్స్‌జెండర్ల క్లినిక్ ప్రారంభం

క్లినిక్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ దయాల్‌సింగ్

ఫర్టిలైజర్‌సిటీ, మే 16 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖానలో ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేక గదిలో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను దవాఖాన సూపరింటెండెంట్ దయాల్ సింగ్ ప్రారంభించారు. అనారోగ్యంతో బాధపడే ట్రాన్స్ జెండర్లు ఈ క్లినిక్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఇక్కడ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, వైద్యులు ఆర్ఎం అప్పారావు, అర్చన, అరుణ, తదితరులు ఉన్నారు.

భూసార పరీక్ష తప్పనిసరిగా చేయించాలి

అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్

ముత్తారం,మే 16: రైతులు భూసార పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పిల్లి కిరణ్ అన్నారు. మండలంలోని సీతంపేట గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానంపై గురువారం అవగాహన కల్పించారు. ప్రతి రైతు తమ నేల భూసారాన్ని తెలుసుకొని, దానికి అనుగుణంగా ఎరువులు వాడాలన్నారు. రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి రామగిరి ఖిల్లాలోని కృషి విజ్ఞాన కేంద్రానికి పంపిస్తే, భూసార పరీక్ష చేసి భూఆరోగ్య పత్రాలు అందజేస్తామని వివరించారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి 8001804016 నంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఇక్కడ కేవికే సిబ్బంది రుద్రా వినాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చీపుర్లతో చెత్తను తొలగిస్తున్న ఎన్టీపీసీ ఈడీ, జీఎంలు, ఉద్యోగులు

ఎన్టీపీసీలో స్వచ్ఛ పక్వాడా

జ్యోతినగర్, మే 16: ఎన్టీపీసీ యాజమాన్యం పచ్చదనం పరిశుభ్రత కోసం గురువారం టౌన్‌షిప్‌లో స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు ప్రారంభించారు. మెయిన్ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి ఉద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పరిసరాల శుభ్రతపై ఉద్యోగులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం చీపురు చేతపట్టుకొని రోడ్లపై ఉన్న చెత్తను ఊడ్చి అక్కడి నుంచి తరలించారు. ఈ నెల 31 వరకు ఎన్టీపీసీలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఎన్టీపీసీ జీఎంలు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

చీకటి పాలనకు చరమగీతం

మంథని, మే 16: మంథనిలోని రాజగృహలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు గురువారం నిర్వహించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి 30 ఏళ్ల చీకటి పాలనకు చరమగీతం పాడి మంథని ప్రజలకు విముక్తి, స్వేచ్ఛ లభించిన సందర్భంగా మే 16న పుట్ట మధూకర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు పుట్ట మధూకర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పుట్ట మధూకర్ ఆయన సతీమణి పుట్ట శైలజను గజమాలతో సన్మానించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, బత్తుల సత్యనారాయణ, కాయితీ సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, పెగడ శ్రీనివాస్, మాచీడి రాజుగౌడ్, సల్మాన్, ఆసీఫ్, ఆకుల రాజబాపు, ఆడిచర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్‌లో రాజకీయ జోక్యం ఉండదు

గోదావరిఖని, మే 16: టీబీజీకేఎస్‌లో రాజకీయ జోక్యాన్ని పూర్తిగా నిలిపివేయాలని కమిటీ తీర్మాం చేసిందని యూనియన్ నాయకులు తెలిపారు. గురువారం స్థానిక కేంద్ర కార్యాలయంలో నాయకులు మాట్లాడారు. ఆరు జిల్లాలోని 11 డివిజన్లలో విస్తరించి ఉన్న టీబీజీకేఎస్‌ను విచ్ఛిన్నం చేసేందుకు కొందరు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఇది బీఆర్ఎస్‌ను నష్టపరిచి టీబీజీకేఎస్‌ను విచ్ఛిన్నం చేసే కుట్రగా భావిస్తున్నామన్నారు. టీబీజీకేఎస్‌ని నిర్మాణాన్ని అతలాకుతలం చేసిన అనేక సంఘటనల నుంచి సంఘంను కాపాడి తిరిగి కార్మికులలో సంఘాన్ని నిలబెటుటకున్న ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. గత నెల 24 జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మిర్యాల రాజిరెడ్డి, కాపు కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మార్గనిర్దేశంలో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గత నెల 18న తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని, పార్టీ అనుసంధానంగా పని చేయాలని కేటీఆర్ ఆదేశించారని తెలిపారు. ఆరు జిల్లాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల విజయం కోసం పని చేశామని వివరించారు. నాయకులు నూనె కొంరయ్య, మాదాసు రాంమ్మూర్తి, నాగెల్లి సాంబయ్య, వడ్డెపల్లి శంకర్, పర్లపల్లి రవి, సంపత్ రెడ్డి, చెల్పూరి సతీశ్, పాశం శ్రీనివాస్, గండి శ్రీనివాస్, చెల్కలపల్లి శ్రీనివాస్,జ నగామ మల్లేశ్, అంజయ్య, రమేశ్, దీటి లక్ష్మణ్, బొడ్డు రమేశ్, అభిషేక్, ఆరిఫ్, తిరుపతి పాల్గొన్నారు.

యునెస్కో విద్యా సమావేశానికి ఆహ్వానం

డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడి

ఓదెల, మే 16: యునెస్కో వ్యవస్థాపకత విద్యా సమావేశానికి ఓదెల మండలం కొమిరె గ్రామానికి చెందిన డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డికి ఆహ్వానం అందింది. మల్లారెడ్డి కరీంనగర్‌లోని ఎస్సా రార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫె సర్, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్‌గా పని చేస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 10